సంపుటి - 6 ఫిబ్రవరి - 2023 సంచిక - 6

# జీవస్వరం

ఆధ్యాత్మిక మాస పత్రిక


తండ్రి గారి సందేశం........................................3

సోదర ప్రేమ ...............................................6

విశ్వాసి జీవిత సాక్ష్యం ......................................8

పునీత అంబ్రోసు ..........................................10

బైబిల్ దర్శనం.............................................12

శుభవచనం బైబిల్ క్విజ్....................................15

ఇంద్రధనుస్సు...............................................17

ఏంజెల్స్ కార్నర్............................................18


యువ స్పందన ..............................................19


బైబిల్ దృశ్యమాలిక.........................................21

శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు.........................23








**ముద్రణానుమతి**

**బిషప్ ప్రిన్స్ అంతోని గారు**

**ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు**



**సంపాదక వర్గం**

| | |
|---|---|
| ఫాదర్ సిజో | ఫాదర్ ఎబిన్ |
| Mr. M. సత్యం | సిస్టర్ క్రిస్టీన CMC |
| Mrs. K. శ్రీలత | Mr. J. లూర్థు స్వామి |



**జీవస్వరం**
**బిషప్స్ హౌస్**
**మంచిర్యాల- 504 208**
**మంచిర్యాల జిల్లా**
**తెలంగాణ**


**Cell: 09398764408**

**Email ID - jeevaswarammagazineadb@gmail.com**

**Jeevaswaram**
**Bishop's House**
Mancherial - 504 208
Mancherial Dist
Telangana State


ప్రభూ! నేను నిన్ను పూర్ణహృదయముతో
కృతజ్ఞతతో స్తుతింతును. నీ అద్భుత
కార్యములనెల ప్రకటన చేయుదును.
నేను నిన్ను తలంచుకొని పరమానందము
చెందుదును. మహోన్నతుడవైన నిన్ను
కీర్తనలతో కొనియాడెదను
(కీర్తన 9,1–2)

*Congratulations*




**2022 శుభవచనం**
**బైబిల్ క్విజ్ విజేతలు**

మొదటి బహుమతి - డి. రాజమణి, బెల్లంపల్లి
రెండవ బహుమతి -  ఆర్. సైమన్, ఇంద్రవెల్లి
మూడవ బహుమతి - ఎమ్. వైష్ణవి, మంచిర్యాల



# తండ్రి గారి సందేశం....

## మారు మనస్సు లేని విశ్వాస ప్రకటన/జీవితం నిరర్థకం

**క్రీస్తు నాథుని యందు ప్రియ సహోదరీ సహోదరులారా!**

మారు మనస్సు లేని విశ్వాస జీవితం జీవము లేని దేహము వంటిది. విశ్వాస ప్రకటన (జీవితం) మరియు మారు మనస్సు ఏ విధంగా ముడిపడి ఉన్నాయో అని మార్కు సువార్త 1వ అధ్యాయము 21 నుండి 28 వరకు ఉన్న వచనములు మనకు నేర్పిస్తాయి. యేసు ప్రభువు దుష్టాత్మను వెడలగొట్టిన అద్భుతము ఆధారంగా ఈ గొప్ప సత్యాన్ని మనం ధ్యానిద్దాం.

సబ్బాతు నాడు ఈ అద్భుతం జరిగింది. యూదులకు సబ్బాతు దినం (విశ్రాంతి దినం) ప్రధానమైన రోజు. ఆ రోజును వారు ప్రార్థనకు, విశ్రాంతికి మాత్రమే కేటాయించేవారు. వారి నియమము అనుసరించి పురుషులందరూ ప్రార్థన మందిరమునకు వెళ్ళేవారు. మందిరములో పరిశుద్ధ లేఖనాలను చదివిన తరువాత బోధకుడుగాని, ప్రార్థన మందిరపు అధికారి కాని లేఖనముల గురించి ప్రసంగించేవారు. ప్రార్థన మరియు ఆశీర్వాదము తరువాత అందరూ తిరిగి ఇంటికి వెళ్ళేవారు. కాని ఈ అద్భుతము జరిగిన రోజు మందిరములో ప్రార్థన కార్యక్రమాలు సరిగా కొనసాగలేదు అని ఈ సువార్త భాగంలో చూస్తున్నాము.

ఆ సబ్బాతు రోజున నజరేతు నివాసియైన యేసు ప్రభు మందిరములో ప్రసంగించారు. నజరేతు గ్రామం కఫర్నాము పట్టణము నుంచి 25 కిలోమీటర్ల దూరంలో ఉంది. యేసు ప్రభు ప్రసంగించిన ఆ ప్రార్థన మందిరం కఫర్నాములో ఉంది. ఈ ప్రదేశములకు మధ్య ఉన్న దూరం తక్కువైనందుకు యేసు ప్రభువును గురించి కఫర్నాములోని ప్రజలకు తెలిసియుండవచ్చు. యేసు యూదుల ధర్మశాస్త్రంలో ప్రావీణ్యం పొందలేదని వారికి తెలుసు. అయినప్పటికీ, యేసు ప్రభు యూదుల ధర్మశాస్త్రం గురించి అధికారికంగా ప్రసంగించటం వారు విని ఆశ్చర్యపడ్డారు. ఆ విధంగా ప్రసంగిస్తున్న సమయంలో అపవిత్రాత్మ ఆవేశించిన ఒకడు కేకలు వేస్తూ "నజరేతు నివాసియగు యేసు! మాతో నీకేమి పని? మమ్ము నాశనము చేయ వచ్చితివా? నీవు ఎవరివో నేనెరుగుదును. నీవు దేవుని పవిత్రమూర్తివి" (మార్కు 1,24) అని అరిచాడు. దీనిని విన్నవారందరూ దిగ్భ్రాంతికి గురి అయ్యారు.

ప్రార్థన మందిరమునకు వచ్చే దయ్యం పట్టిన వ్యక్తిని గురించి అక్కడి వారందరికి తెలిసియుండవచ్చు. ప్రార్థనా సమయంలో మౌనంగా ఉండి ఆరాధించే ఈ వ్యక్తి అకస్మాత్తుగా కేకలు వేయటం వారిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఆ వ్యక్తికి అపవిత్రాత్మ పట్టిందని వారు గ్రహించారు.

అపవిత్రాత్మ పట్టిన వ్యక్తి "నీవు దేవుని పవిత్ర మూర్తివి" అని అనటం ద్వారా యేసు ప్రభు దేవుని కుమారుడని ఆయన ప్రకటిస్తున్నాడు. దైవ రాజ్యాన్ని

స్థాపించడానికి మరియు సాతానుకు ఈ లోకంపై యున్న అధికారాన్ని అంతమొందించడానికి యేసు ప్రభువు ఈ భూలోకానికి వచ్చాడని ఆ వ్యక్తికి తెలుసు. ఇది నిజంగా విశ్వాస ప్రకటనే. ఆయన తన విశ్వాసాన్ని ప్రకటించాడు.

కాని యేసు ప్రభువు అతనిని మాట్లాడవద్దని ఆదేశించాడు. ఎందుకు యేసు ప్రభువు అతనితో “నోరు మూసుకొని వీని నుండి వెడలిపొమ్ము” అని అన్నారు. ఎందుకు యేసు అపవిత్రాత్మ పట్టిన వ్యక్తిని నిశ్శబ్దంగా ఉండమని ఆదేశించారు? మార్కు సువార్తలో, చాలా మంది వ్యక్తులను యేసు తన గురించి ప్రకటించవద్దని ఆదేశిస్తున్నారు. స్వస్థత పొందిన వారితో వారు పొందిన స్వస్థతను గురించి చెప్పవద్దని, తాను చేసిన పనులను బయలు పరచవద్దని యేసు ప్రభు ఆదేశించారు. ఎందుకు యేసు ప్రభువు ఈ విధంగా చేస్తున్నారు? మార్కు సువార్త మనకు నేర్పించే ఒక గొప్ప సత్యం ఉంది. మారు మనస్సును, పశ్చాత్తాపాన్ని కలిగించని ఏ విశ్వాస ప్రకటనైనా అర్థరహితం అని యేసు ప్రభు మనకు నేర్పిస్తున్నారు. దయ్యము పట్టిన వ్యక్తి ఎటువంటి పశ్చాత్తాపం కాని, మారు మనస్సు కాని లేకుండ విశ్వాసాన్ని ప్రకటిస్తున్నాడు. మారు మనస్సు లేని విశ్వాస ప్రకటన మరియు విశ్వాస జీవితం యేసు ప్రభుకు నచ్చదు. దాని వల్ల మన ఆత్మీయ జీవితంలో ఏ ఉపయోగం ఉండదు.

యేసు ప్రభు తన శిష్యులతో ఆ దివ్యరూప ధారణను గురించి తన పునరుత్థానం వరకు ఎవ్వరితో చెప్పవద్దని ఆదేశించారు (మార్కు 9,9). ఎందుకంటే, యేసు ప్రభువు మరణం మరియు పునరుత్థానం ద్వారా మాత్రమే యదార్థమైన యేసు ప్రభుని గురించి మనం గ్రహించవచ్చు. యేసు ప్రభు చేసిన అద్భుతాలు, ఆయన చేసిన బోధనలు యేసు ప్రభుని యదార్థమైన వ్యక్తిత్వాన్ని మనకు అందించాయి. కాని వాటి ద్వారా మనకు తెలిసిన సత్యం సగం మాత్రమే. యేసు ప్రభువును నిజంగా, యథార్థంగా, సంపూర్ణంగా తెలుసుకోవాలంటే ప్రతి ఒక్కరు తన సిలువనెత్తుకొని ఆయన వెంబడి నడిచి సిలువ చెంతకు చేరాలి. ఈ విషయాన్ని మార్కు గారు శతాధిపతి ద్వారా మనకు తెలియ జేస్తున్నారు. “యేసు ప్రాణము విడుచుటను చూచి అచట నిలిచియున్న శతాధిపతి ‘నిస్సందేహముగా ఈయన దేవుని కుమారుడే’ అని పలికెను” (మార్కు 15, 39). సిలువ మరణం జరిగే సమయంలో సిలువ క్రింద ఉన్న శతాధిపతి తన విశ్వాసాన్ని ప్రకటిస్తున్నారు.

మారు మనస్సులేని విశ్వాస జీవితం, సిలువను మోసుకొని వెంబడించలేని బహిరంగ విశ్వాస ప్రకటనలు, చాటింపులు యేసు ప్రభు దృష్టిలో విలువలేనివి. అందుకనే యేసు ప్రభువు అపవిత్రాత్మ పట్టిన వ్యక్తిని నిశ్శబ్ధంగా ఉండమని ఆదేశించాడు. అపవిత్రాత్మ పట్టిన వ్యక్తి ప్రకటించింది నిజమైన విశ్వాస సత్యం. కాని, ఆ యదార్థమైన విశ్వాస సత్యం మారు మనస్సు కలిగించకపోతే ఎందుకు పనికిరాదు. దేవుని రాజ్యాన్ని స్థాపించడం మరియు మానవుని దేవునితో సఖ్యపరచడం కొరకు యేసు ప్రభువు ఈ భూలోకానికి వచ్చాడు. అలా కాకుండా యేసు ప్రభువు ఈ భూలోకంలో చేసిన అద్భుతాలు అందరు తెలుసుకోవాలని, తద్వారా తనను రాజుగా అందరు పొగడాలని ఆయన అనుకోలేదు. అది దేవుని ప్రణాళిక కాదు. భౌతికమైన రాజ్యాన్ని స్థాపించడం కొరకు లేదా

భౌతికమైన గౌరవమర్యాదలు పొందడానికి యేసు ప్రభు రాలేదు. ఒక వ్యక్తి పశ్చాత్తాపపడి సువార్తను విశ్వసించి యేసును వెంబడించినప్పుడే విశ్వాస ప్రకటనకు అర్థం ఉంటుంది. అపవిత్రాత్మలు కూడా యేసు ప్రభువును విశ్వసించాయి. యేసు ప్రభువు గొప్పతనం గురించి మనకంటే వాటికి ఎక్కువ తెలుసు. మన విశ్వాసం కన్నా వాటి విశ్వాసం చాలా గొప్పదని యాకోబు గారు నేర్పిస్తున్నారు. "దేవుడు ఒక్కడేనని నీవు విశ్వసింతువు గదా? మంచిదే! పిశాచములును విశ్వసించును. భయముతో గజగజలాడును" (యాకోబు 2,19) కాబట్టి నోటి ద్వారా మనం ప్రకటించేది మారు మనస్సు ద్వారా, మన చేతల ద్వారా, జీవిత సాక్ష్యం ద్వారా నిరూపింపబడాలి. కేవలం ప్రకటించడమే యేసు ప్రభువు కోరుకున్నట్లయితే మారు మనస్సుకు, సిలువ మరణానికి అర్థం ఉండదు. కాబట్టి బహిరంగ విశ్వాస ప్రకటనతో సహ పశ్చాత్తాపం కలిగిన జీవితం, అందరితో కలిసి మెలసి ఉండే సహవాస జీవితం, దేవునితో సఖ్యపడే జీవితం లేకపోయినట్లయితే విశ్వాస ప్రకటనకు అర్థం ఉండదు. కాని పైన చెప్పినవి ఏవి లేకుండా కేవలం గొంతెత్తి నోటి ద్వారా మాత్రమే విశ్వాసాన్ని ప్రకటిస్తానంటే యేసు ప్రభు మనందరితో కూడా "నోరు మూసుకోమని" (మార్కు 1,21) హెచ్చరిస్తారు. కాబట్టి, మనం ఆత్మ పరిశీలన చేసుకుందాం. మారు మనస్సు పొంది, విశ్వాసములో ఎదిగి, ధైర్యముతో విశ్వాసాన్ని అందరికి ప్రకటిద్దాం.

**జీవము గలిగిన సజీవ దేవుని జీవస్వరం మనలనందరిని జీవింపజేయును గాక. ఆమెన్.**

క్రీస్తు నందు మీ తండ్రి
**బిషప్ ప్రిన్స్ అంతోని**
ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు

## నవంబర్ నెల
## శుభవచనం బైబిల్ క్విజ్ విజేతలు

మొదటి బహుమతి
**కె. మరియ, చెన్నూర్**
రెండవ బహుమతి
**జి. దివ్య, ఇచ్చోడ**
మూడవ బహుమతి
**ఎ. అంకయ్య, జెండావెంకటపూర్**

**బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి**

## నవంబర్ నెల
## ఇంద్రధనుస్సు విజేతలు

మొదటి బహుమతి
**కె. రితేష్, ఇంద్రవెల్లి**
రెండవ బహుమతి
**టి. హర్షిత, మంచిర్యాల**
మూడవ బహుమతి
**ఆర్. రితిష్, ఆదిలాబాద్**

**బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి**



# సోదర ప్రేమ

1. "ఒకడు మీకు అపకారము చేసినచో తిరిగి వానికి అపకారము చేయకుడు. అందరి దృష్టిలో మేలైన దానిని ఆచరింపుడు" (రోమీ 12,17).

2. "మృదువుగా మాట్లాడినచో కోపము చల్లారును. కటువుగా పలికినచో ఆగ్రహము హెచ్చును'' (సామెతలు 15,1).

3. "దయామయులు ధన్యులు, వారు దయను పొందుదురు" (మత్తయి 5,7).

4. "వారి దోషములపై నేను దయచూపుదును. వారి పాపములను ఇక జ్ఞాపకము ఉంచుకొనను" (హెబ్రీ 8,12).

5. "జాగరూకులు కండు నీ సోదరుడు తప్పిదము చేసిన యెడల అతనిని మందలింపుము. అతడు పశ్చాత్తాప పడిన యెడల అతనిని క్షమింపుము" (లూకా 17,3)

6. "బలిపీఠసన్నిధికి నీ కానుకలు తెచ్చినపుడు నీ సోదరునికి నీపై మనస్పర్థయున్నట్లు నీకు స్ఫురించినచో, ఆ కానుకను పీఠము చెంతనే వదలిపెట్టి, పోయి, మొదట నీ సోదరునితో సఖ్యపడి, తిరిగి వచ్చి నీ కానుకను చెల్లింపుము" (మత్తయి 5,23-24).

7. "దుర్మార్గులు తమ మార్గమును విడనాడుదురుగాక! తమ ఆలోచనను మార్చుకొందురుగాక. వారు ప్రభువు వద్దకు మరలివచ్చినచో, ఆయన వారి మీద దయజూపును. మన దేవుడు వారిని మిక్కుటముగా మన్నించును" (యెషయా 55,7).

8. "నీవు ప్రార్థించునపుడు నీ సోదరునిపై నీకు ఏమైన మనస్పర్థ ఉన్నచో వానిని క్షమింపుము. అపుడు పరలోకమందున్న మీ తండ్రియు మీ తప్పిదములను క్షమించును" (మార్కు 11,25).

9. “మేము నీపై తిరుగబడినను, నీవు మాపై దయచూపి మమ్ము రక్షింపగోరితివి” (దానియేలు 9,9).

10. “ప్రభువు ఇట్లనుచున్నాడు:
రండి, మన వివాదమును పరిష్కరించుకొందము. మీ పాపములు సింధూరమువలె ఎఱ్ఱగానున్నను, మంచువలె తెల్లనగును, కెంపువలె ఎఱ్ఱగానున్నను, ఉన్నివలె తెల్లనగును” (యెషయా 1,18).

11. “మీతో నేను చెప్పునది ఏమన: మీ శత్రువును ప్రేమింపుడు. మిమ్ము ద్వేషించువారికి మేలు చేయుడు” (లూకా 6,27).

12. “నీ సోదరుడు నీకు విరుద్ధముగ తప్పిదము చేసిన యెడల నీవు పోయి అతనికి తన దోషములను ఒంటరిగా నిరూపించి బుద్ధిచెప్పుము. నీ మాటలు అతడు ఆలకించినయెడల వానిని నీవు సంపాదించుకొనిన వాడవగుదువు” (మత్తయి 18,15).

13. “పరులను గూర్చి మీరు తీర్పుచేయకుడు. మిమ్మును గూర్చియు తీర్పుచేయబడదు. పరులను ఖండింపకుడు. అపుడు మీరును ఖండింపబడరు. పరులను క్షమింపుడు. మీరును క్షమింపబడుదురు” (లూకా 6,37).

14. “కీడుకు కీడు, దూషణకు దూషణ చేయకుడు, అందుకు మారుగ ఆశీర్వదింపుడు. ఏలయన, దేవుడు మిమ్ము పిలిచినపుడు మీకు ఒసగిన వాగ్దానము ఆశీర్వచనమే గదా!” (1పేతురు 3,9).

15. “పేతురు యేసు వద్దకు వచ్చి, ప్రభూ! నా సహోదరుడు నాకు ద్రోహము చేయుచుండ నేనెన్ని పర్యాయములు అతనిని క్షమింపవలెను? ఏడు పర్యాయములా? అని అడిగెను. అందుకు యేసు ‘ఏడు కాదు, ఏడు డెబ్బది పర్యాయములు’ అని సమాధానమిచ్చెను (మత్తయి 18,21-22).

16. “ఈమె అధికముగా ప్రేమించినది కనుక ఈమె చేసిన అనేక పాపములు క్షమింపబడినవి. అని మీతో చెప్పుచున్నాను అని, ఆ స్త్రీతో ‘నీ పాపములు క్షమింపబడినవి’ అని పలికెను” (లూకా 7,47).

17. “అప్పుడు యేసు, ‘తండ్రీ! వీరు చేయునదేమో వీరు ఎరుగరు. వీరిని క్షమింపుము’ అని పలికెను (లూకా 23,34).

18. “వైరము, మోహము, క్రోధము అనువానిని త్యజింపుడు. అరపులు గాని, అవమానములు గాని ఇక ఉండరాదు. ఏ విధమైన ద్వేషభావము ఉండరాదు” (ఎఫెసీ4,31).

19. “మా యొద్ద అప్పుపడిన వారిని మేము క్షమించినట్లు, మా అప్పులను క్షమింపుడు” (మత్తయి 6,12).

20. “దుష్టులు దుష్కార్యములనే చేయగోరుదురు. సజ్జనులు వ్రేళ్ళు పాతుకొనిన చెట్టువలె నిల్తురు” (సామెతలు 10,12).

21. “తాను వెలుగునందున్నానని చెప్పుకొనుచు, తన సోదరుని ద్వేషించువాడు. ఇంకను చీకటియందే ఉన్నాడు” (1 యోహాను 1,9).




# విశ్వాసి జీవిత సాక్ష్యం

**గత సంచిక తరువాయి భాగం**


వాస్తవానికి పేతురు చేపలు పట్టుకుంటూ, హాయిగా జీవితం గడిపే జాలరి. ప్రభువు అతని జీవితంలోకి రానంత వరకు కూడ హాయిగా చేపలు పట్టుకుంటూ జీవితం గడిపేవాడు. ప్రభువు అతని జీవితంలోకి వస్తూనే వలలు విడిచిపెట్టి, తనను వెంబడించమన్నాడు. మనుష్యుల్ని పట్టే జాలర్లుగా చేస్తాననేసరికి, తను గొప్ప జాలరి అనుకొని వెళ్లిపోయి ఉంటాడు. అంతేతప్ప ప్రభువును గూర్చిన విషయాలుగాని, ప్రభువును గూర్చిన గొప్పదైన జ్ఞానంగాని పాతనిబంధనలో సారాంశంగాని, పేతురుకు తెలియదు. అయినా ప్రభువును వెంబడించాడు. కొన్ని కొన్ని సందర్భాలలో ఆ విశ్వాసంతోనే అంటే అల్పవిశ్వాసంతోనే ఉండేవాడు. మాట మీద నిలబడే తత్వంతో ఉండేవాడు. అలా ఒడిదుడుకుల మధ్య నడిచినటువంటి ఆయన జీవితం ప్రభువు మరణం తరువాత పూర్తిగా మారిపోయింది. ప్రభువు పునరుత్థానం తరువాత అతనికి బాధ్యత అప్పగించిన తరువాత పూర్తిగా పోయింది. ప్రభువు మరణం తరువాత ఒకానొక సమయంలో మళ్ళీ చేపలు పట్టుకోవడానికి వెళ్ళిపోయాడు. గలీలియా సముద్ర తీరంలో ఎక్కడైతే ప్రభువు దర్శనం ఇచ్చాడో ఆయనలోని అల్ప విశ్వాసం ఎగిరిపోయింది. సంపూర్ణ విశ్వాసిగా మారి పోయాడు. యోహాను సువార్త 18వ అధ్యాయం 21 వచనాన్ని గమనించండి. పేతురు ఎలాంటి మరణాన్ని పొందబోతాడో సూచిస్తూ ప్రభువు చెప్పిన మాట. పేతురు రెండవ పత్రిక రాసే సమయానికి,

అప్పటి పరిస్థితులను చూసినప్పుడు ఆయనకు ప్రభువు చెప్పిన పైమాటలు గుర్తుకు వచ్చాయి. తన మరణ గడియ సమీపించింది. అతని చుట్టూ ఎంతో మంది భయపడి పారిపోయారు. ఎందరో ప్రభువును విడిచి పెట్టారు. రోమా ప్రభుత్వ ఇనప పాదాల క్రింద నలిగిపోలేక తమ విశ్వాసాన్ని వదులుకున్నారు. నీరో చక్రవర్తి రాత్రి పూట చూసే నాట్యాలకు, క్రైస్తవుల మీద నూనే పోసి దివిటిలుగా వెలిగించి ఆ వెలుగులో నాట్యాలను చూసేవారు. అలాంటి భయంకరమైన రోజులు. సింహాలకు, మొసళ్ళకు క్రైస్తవులను ఆహారంగా వేస్తూ ఆనందపడేవారు. అలాంటి స్థితిలో తన విశ్వాసాన్ని నిలబెట్టుకొని ప్రభువు కొరకు చనిపోవడానికి సిద్ధపడినవాడు పేతురు. పేతురు గారు తను మరణించే ముందు రాసిన రెండవ పత్రిక ద్వారా విశ్వాసుల్ని బలపరుస్తూ, పరదేశులమైన మనకోసం ప్రభువు ఏర్పరిచిన రాజ్యం కోసం ఎంతటి భయంకరమైన శ్రమలనైన ఓపికతో భరిస్తూ ప్రభువు కోసం జీవించాలని, ప్రభువు తనకు అప్పజెప్పిన గొర్రెల కోసం తన చివరి ఊపిరి వరకు ప్రయత్నించారు. పేతురుది ఎంత గొప్ప విశ్వాసం ఎంత గొప్ప సాక్ష్యం. నిత్య జీవితం కోసం తమ ప్రాణాలనే బలిగా అర్పించిన పరిశుద్ధుల జీవిత చరిత్రలను చదవండి. అసలు సాక్ష్యం అంటే ఏమిటో మీకు తెలుస్తుంది. అలా చదవగలిగితే ఈ రోజే మీ ఆలోచనా సరళి మారిపోతుంది. మీ జీవిత విధానం మారిపోతుంది. మీరు లోకాన్ని చూసే విధం మారిపోతుంది. మీరు బ్రతికే విధానం మారిపోతుంది. అలా 6వ. శతాబ్దంలో ప్రభు కోసం తన ప్రాణాల్నే అర్పించాడు పేతురు. అదండి పేతురు గారి గొప్ప జీవిత సాక్ష్యం.

**(ఇంకా ఉంది)**

లూర్థుస్వామి,
బెల్లంపల్లి

| డిసెంబర్ నెల శుభవచనం బైబిల్ క్విజ్ విజేతలు | డిసెంబర్ నెల ఇంద్రధనుస్సు విజేతలు |
|---|---|
| మొదటి బహుమతి | మొదటి బహుమతి |
| సువార్త, రాంపూర్ | బి. నితిన్, రాంపూర్ |
| రెండవ బహుమతి | రెండవ బహుమతి |
| శ్రీనివాస్, నిర్మల్ | కె. జాన్సన్, ఇంద్రవెల్లి |
| మూడవ బహుమతి | మూడవ బహుమతి |
| సిస్టర్. అంజనా, చెన్నూర్ | ఎమ్. సాత్విక, మందమర్రి |
| బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి | బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి |




# పునీత అంబ్రోసు

## (అమృత నాథుడు)

**(బిషప్, శ్రీసభ పండితుల పితామహుడు, క్రొవ్వొత్తుల తయారీదారుడు, తర్బీదుదారుల పాలక పునీతుడు మతసాక్షి క్రీ॥శ॥ 340-397)**

**గత సంచిక తరువాయి భాగం**

జాగ్జెంతియస్ క్రీ॥శ॥ 374లో మరణింపగా మిలాను పట్టణంకు బిషప్పు స్థానానికి ఖాళీ ఏర్పడింది. తదుపరి బిషప్పు ఎవరు? అరియస్ క్రైస్తవులకు కతోలిక క్రైస్తవులకు మధ్య పోటీ పెరిగింది. క్రొత్త బిషప్పు ఎన్నిక రోజున అలజడి ప్రారంభంకాగా గవర్నరుయైన అంబ్రోసు గారు ఒక ఉన్నతాధికారిగా ఆ చోటకు చేరుకొని దేవాలయంలో శాంతికై ప్రసంగింపసాగారు. అపుడు జనగుంపులో నుండి ఒకపాప "అంబ్రోస్ మా పీఠాధిపతి" అని గట్టిగా అరవసాగింది. ఇక ప్రజలందరు మూకుమ్మడిగా ఆమెతో శృతి కలిపారు.

అందుకనుగుణంగా క్రీ॥శ॥ 374 నవంబరు 30 ఆదివారంన ఒక కతోలిక బిషప్పు వద్ద జ్ఞానస్నానం స్వీకరించారు. పవిత్ర సాంగ్యాలన్నీ పొందుకొని మరుసటి ఆదివారం డిసెంబరు 7న మిలాను నగర పీఠాధిపతిగా పట్టాభిషిక్తులైనారు. తనకు సహాయకుడుగా పరిశుద్ధత, విజ్ఞాన దురంధరుడైన సింప్లిషియనస్ అను ఒక గురువర్యుని నియిమించుకున్నారు. తమ పొలాలను శ్రీసభకు అంకితం చేసి ఆస్తిని కొంత పేదలకు దానం చేశారు. కొద్దిపాటి ఆదాయాన్ని తమ అన్న సంరక్షణార్థం వినియోగించారు. తాము ప్రామాణిక జీవితం జీవిస్తూ గంటల కొలది ప్రార్థనకు పఠనం, రచనావ్యాసంగానికి కొంత సమయం కేటాయించారు. ప్రతిరోజు ప్రజలకై పూజనర్పించేవారు. అనుదినం విశ్వాసులు, ప్రార్థన సత్ప్రసాద ఆరాధనతో బలం, ధైర్యం పొందాలని ప్రోత్సహించారు.

ఇట్టి మహోన్నత వ్యక్తి అంబ్రోసు గారు పాఠాధిపత్య అభిషేక సందర్భంగా కైసరియా పీఠాధిపతియైన పునీత బాసిల్ గారు వారిని కీర్తిస్తూ అభినందన పత్రం పంపించారు. అంబ్రోసు గారు అరియస్ సిద్ధాంతాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఎన్నో ఉపన్యాసాలిచ్చారు. యేసు దైవకుమారుడు, మెస్సియా, క్రీస్తు, రక్షకుడు నిత్య జీవరాజ్య ప్రదాతయని సోదాహరణంగా వివరిస్తూ శ్రీసభ విశ్వాస సత్యాలను ప్రబోధించారు. కరపత్రాలు పుస్తకాలు ప్రచురించి దబ్బర సిద్ధాంతాలను ఎండగట్టి వాటిని దాదాపు రూపుమాపారు. చక్రవర్తులు, రాజులైనా శ్రీసభలో సభ్యులేగాని శ్రీసభకంటే పెద్దవారు కాదని స్పష్టపరచి వారిని ఒప్పించి శ్రీసభను బలపరచారు. ఆధ్యాత్మిక పాలనలో బిషప్పు గారిదే పైమాటగా ఉండాలని నొక్కి

చెప్పారు. తెస్సలోనికా గుర్రపు పందేలస్థలంలో అమాయకులైన ఏడు వేలమంది ప్రజలను నిర్ధాక్షిణ్యంగా ఊచకోత కోయించిన తియోడోషియస్ చక్రవర్తిని బహిరంగంగా క్షమాపణ కోరాలని ఆంబ్రోసు గారు డిమాండు చేయగా అందుకాయన వినమ్రతతో అంగీకరించాల్సి వచ్చింది. అలాంటి ఘటికుడు ఆంబ్రోసు గారు.

క్రీ॥శ॥ 384-387 ఆంబ్రోసు గారిది గొప్ప విజయవంతమైన కాలం. పునీత అగస్టీను గారు మిలాను నగరానికి ఒక సాహిత్యశాస్త్ర బోధకునిగా విచ్చేశారు. ఆంబ్రోసు గారు తమ వాక్చాతుర్యంతో, విశ్వాసపటిమతో అగస్టీను గారిని బోధించి, వారు అన్వేషిస్తున్న ప్రేమను, సత్యాన్ని తెలియచెప్పడంతో అగస్టీను గారు పూర్తి మారు మనస్సు పొంది దైవాంకితులయ్యారు. అందుకే అగస్టీను గారు వ్రాసిన కన్‌ఫెషన్స్ (తప్పుల ఒప్పుకోలు) గ్రంథంలో ఆంబ్రోసు గారిని ఘనంగా ప్రస్తుతించారు. "నిద్ర మతులై ఉన్నవారికి కాదు, అప్రమతులై పరీక్షించే వారికే దైవవరాలు అనుగ్రహింపబడతాయి" అనిన ఆంబ్రోసు గారిని మెచ్చుకున్నారు.

బిషప్ ఆంబ్రోసు గారు తమ సహాయక గురువైన సింప్లిషియనస్ గారికి అగస్టీను గారిని అప్పగించారు. వారు అగస్టీను గారి సందేశాలన్ని తీర్చారు. క్రీస్తు పునరుత్థాన పండుగ ప్రవేశిస్తున్న రాత్రి ఏప్రిల్ 24-25న ఆంబ్రోసు గారు అగస్టీను గారికి జ్ఞానస్నానం భద్రమైన అభ్యంగం ఇచ్చారు. అప్పటికి అగస్టీను గారు 33 ఏళ్ల ప్రాయంలోగల ఆఫ్రికా యువకుడు. వారు బిషప్పుగా, గ్రంథకర్తగా శ్రీసభకు ఎనలేని సేవలు చేసి ఘన పునీతుడు కూడా అయ్యారు.

(ఆగస్టు - 28 చూడుడు) పునీత ఆంబ్రోసు గారు వేద గ్రంథాల అధ్యయనంతో అపార జ్ఞానాన్ని సంగ్రహించి మంచి వక్తగా, పవిత్ర వ్యక్తిగా పేరు తెచ్చుకుని తమ 57వ ఏట క్రీ॥శ॥ 397 ఏప్రిల్ 4న పవిత్ర శనివారం రోజున తమ అంతిమ శ్వాసను విడిచారు. సృష్టికర్త తండ్రిని కీర్తిస్తూ, యేసు క్రీస్తుని ఆరాధిస్తూ, దివ్యసత్ప్రసాదాన్ని గౌరవిస్తూ వారు వ్రాసి పాడిన ప్రేరణా గీతాలు శ్రీసభ సాహిత్యానికి వన్నెతెచ్చాయి. అంబ్రోస్ అనగా అమరత్వం, అమృతత్వం, నిత్యజీవం అని అర్థం.

**ధ్యానిశం**

**నిద్రిస్తున్న వారికి పరలోక ఆశీస్సులు అనుగ్రహింపబడవు కాని జాగరూకులై మేల్కొని ఉన్న వారికే అవి లభిస్తాయి. (పునీత ఆంబ్రోసు)**

**విచారణ గురువులకు సహాయం చేయుదువుగాక**
**అనే శ్రీసభ కట్టడను మనవాళ్లు విచారణ**
**గురువుల నుండి సహాయము పొందుదుముగాక.**
**అని మార్చినట్టున్నారు.**
**మంచిదే ఆ సహాయము ఆధ్యాత్మికమైనదై**
**ఉండదాల్సిందిగా చూడండి.**
**(క్రీ॥శే॥ ఫాదర్ మారియో పుమగల్లి పి.మె)**

# మార్కు సువార్త ధ్యానములు



గత సంచిక తరువాయి భాగం

యూదుల ఆచారం ప్రకారం రక్తస్రావంతో బాధపడుతున్న స్త్రీ బహిరంగంగా ప్రజల కూడలిలోకి రాకూడదు. మానవరీతిగ ఎందరో వైద్యుల వద్ద చికిత్స పొందినను రోగము తగ్గలేదు. అయితే యేసునందు ఆమెకున్న విశ్వాసం ఆమెను యూదుల ఆచారమునకు భయపడనీయలేదు. తన పరిస్థితిని నిరాశ, నిస్పృహలకు లోనుకానీయలేదు. విశ్వాసంతో యేసు వద్దకు వచ్చి ఆయన వస్త్రమును తాకింది. స్వస్థతను, సమాధానమును పొందింది. ప్రార్థనామందిరాధ్యక్షుడైన యాయీరు కూడా ఇదే నిరాశ పరిస్థితిలో ఉన్నాడు. తన కుమార్తె మరణవార్త యాయీరును నిరాశకు లోను చేస్తున్నట్లున్నను "ఏ మాత్రం అధైర్యపడుకుము, విశ్వాసం కలిగి ఉండుము" అన్న యేసు అభయం ఆయనను ధైర్యంగా ఉంచగలిగింది. విశ్వాసం ఉండుట వలననే తన కుమార్తె మరణించిందన్న వార్త విన్నను ఆశతో, నమ్మకంతో యేసును తన ఇంటికి తీసుకెళ్ళగలిగాడు. మరణించిన తన కుమార్తెను జీవంతో పొందగలిగాడు. కావున మనం కూడ ఎటువంటి నిరాశాజనకమైన పరిస్థితిలో అధైర్యపడక ప్రభువునందు విశ్వాసంతో ఆ పరిస్థితులు ఎదుర్కోవాలి. అపుడే మనం ప్రభువు శక్తిని సాయంను, స్వస్థతను చవిచూడగలం.

### 4.8. స్వజనుల నిరాదరణ 6:1-6

యేసు బోధలకు, అద్భుతశక్తులకు గలిలియ పరిసర ప్రాంతములలో పెరిగిన ప్రజాదరణ గురించి వర్ణించిన మార్కు, ఆయన స్వపట్టణమైన నజరేతులో ఎదుర్కొన్న తిరస్కారమును, నిరాదరణను ఈ భాగంలో

తెలియజేశాడు. ముప్పది సంవత్సరములు తమ మధ్య వడ్రంగిగా జీవించిన యేసు అసామాన్యమైన ప్రజ్ఞను, శక్తిని కనపరచటం చూచి వారు యేసును తృణీకరించారు. తమ మధ్య అతిసామాన్యమైన వడ్రంగిగా జీవించిన వ్యక్తి దేవుడి కుమారుడని, దేవుని శక్తి, రాజ్యం ఆయనయందు ఉన్నాయని విశ్వసింపలేక పోయారు. వారి అవిశ్వాసమునకు ఆశ్చర్యపడి ఆయన పరిసర గ్రామప్రాంతాలకు వెళ్ళి తన బోధ కొనసాగించాడు. వారి అవిశ్వాసం వలన ఆయన వారి మధ్య అద్భుతములు చేయలేకపోయాడే కాని ఇది యేసు అశక్తికి సూచన కాదు. వారి అవిశ్వాసమే అందుకు ప్రతిబంధకముగ నిలిచింది. మన జీవితంలో కూడా విశ్వాసంలేని యెడల యేసు అద్భుత క్రియలు చేయలేడు. తన ఊరి ప్రజల నిరాధరణ, తిరస్కారం యేసును నిరుత్సాహపరచలేదు. ఆయన తన సువార్త ప్రచారము, దైవరాజ్యవ్యాప్తిని కొనసాగించుచూ పోయాడు. మనం కూడా నిరాధరణకు, తిరస్కారమునకు గురైనపుడు కృంగిపోక దేవుని చిత్తాన్ని నెరవేరుస్తూ మంచి పనులు చేస్తూ ముందుకు సాగిపోవాలి.

**5. వేద ప్రచారములో యేసు 6:7-8:26**

**5.1 పన్నెండుమంది శిష్యులను వేద ప్రచారమునకు పంపించుట 6:7-13**

యేసు పన్నెండుమంది శిష్యులను ఇద్దరిద్దరుగా వేద ప్రచారమునకు పంపుచూ, వారికిచ్చిన ప్రబోధమును గమనిస్తాము. శిష్యులు వేదప్రచారములో, పరిచర్యలో సంపూర్ణముగ దేవుని మీద ఆధారపడాలి. తమ ప్రచారములో ప్రజలతో మెలగవలసిన విధానమును కూడా యేసు వివరించాడు. వారు ప్రజల ఆతిథ్యమును స్వీకరించాలని, బోధ ఆలకింపని వారికి, వారి తిరస్కార భావము కూడా తెలియజేయాలని పలికాడు. తాను తన స్వగ్రామమున తిరస్కరింపబడినట్లే శిష్యులు కూడా ప్రజలచే తిరస్కరింపబడతారన్నాడు. తమ దుస్తుల అలంకరణలో కూడా శిష్యులు ఆడంబరమునకు పోక, సామాన్యరీతిలో ఉండాలన్నాడు. శిష్యులు యేసు సూచనలు పాటించుటవలన వారు వేదప్రచారములో దేవుని శక్తిని చవిచూసారు. దయ్యములను వెడలగొట్టగలిగారు. రోగులను స్వస్థపరచగలిగారు. కావున ఈనాడు కూడా దైవవాక్కు ప్రచారకులు శిష్యులవలె యేసుప్రభు ఆజ్ఞానుసారము విధేయించి పాటించిన నాడు తమ సువార్త పరిచర్యలో దేవుని శక్తిని చవిచూడగలరు. ప్రజలకు దేవుని సువార్తను శక్తివంతముగ బోధించి మేలు చేయగలరు. ప్రజలను దేవునివైపు మళ్ళించగలరు.

---

**ఈయన నా ప్రియమైన కుమారుడు. ఈయనను గూర్చి నేను అధికముగా ఆనందించుచున్నాను (మత్తయి 3,17)**

## దేవుడు తన మౌనాన్ని ఛేదించిన సమయం (లూకా 1:5-25)

దేవుడు జెకర్యాను ఆశీర్వదించడానికి కారణం అతను దేవుని నియమాలను మరియు మోషే చట్టాలను ఖచ్చితంగా పాటించడమే. మనం దేవుని నియమాలను మరియు శ్రీసభ కట్టడాలను పాటిస్తూ జీవించినప్పుడు దేవుని ఆశీర్వాదం మనకు చేరుతుంది. ఉపవాసం, ప్రార్థన, దివ్య సంస్కారాలు, దానములు మొదలైన వాటిని మనం నిర్లక్ష్యం చేసినప్పుడు, మనం దేవుని ఆశీర్వాద మార్గాలను మూసివేస్తాము.

**దేవదూత దర్శనం**

యెరూషలేములో మాత్రమే దేవాలయం ఉండేది. బలులను అక్కడ మాత్రమే అర్పించాలి. ఆ కారణం చేత అనేక మంది యాజకులు పూర్తిగా నిరుద్యోగులు. 20000 మంది యాజకుల నుండి యాజక పరిచర్యకు అవసరమైన వారిని చీటీల ద్వారా నిర్ణయించే వారు (మొదటి రాజుల దినచర్య గ్రంథము 24వ అధ్యాయము). జెకర్యా అబీయా వర్గమునకు చెందిన యాజకుడు. ఆనాటి యాజక సంప్రదాయాను సారముగ ఒక దినము జెకర్యాకు తన వర్గము వంతు ప్రకారము దేవాలయములోనికి వెళ్ళి ధూపము వేయువంతు వచ్చింది. ఒక యాజకునికి తన జీవితకాలంలో ఇది అసాధారణమైన సౌభాగ్యం. అయితే ఈ ధూప పరిచర్యను యోగ్యతతో నిర్వహించని అహరోను కుమారుల మరణం (లేవీయకాండము 10వ అధ్యాయము) గుర్తుండి జెకర్యాను భయపెట్టి ఉండవచ్చు. “దేవుని రాజ్యం (దైవిక పాలక) వచ్చును గాక” అనేది ధూపం సమర్పణ సమయంలో అధికారిక ప్రార్థన. ఈ ప్రార్థనకు సమాధానమివ్వడానికి దేవదూత దిగివచ్చాడు. జెకర్యా తనకు ఒక బిడ్డ కావాలని ప్రార్థించలేదు. కానీ దేవుని రాజ్యం వచ్చును గాక అని ప్రార్థించాడు. “దేవుని రాజ్యమును మొదట వెదకువానికి సమస్తమును సమృద్ధిగా అనుగ్రహింపబడును” అనే లేఖనాల నెరవేర్పు ఈ దర్శనం.

మోషే చట్టాలను, దేవుని ఆజ్ఞలను అక్షరాలా పాటించే నీతిమంతుడు, దైవభయం కలవాడు అయినప్పటికీ జెకర్యా విశ్వాసం దృఢమైనదని భావించవచ్చు. జెకర్యా దేవున్ని సందేశాన్ని అందుకున్నప్పుడు అతను దానిని నమ్మలేకపోయాడు. విశ్వాసం అంటే మానవులకు అసాధ్యమైనది దేవునితో సాధ్యమవుతుందనే నమ్మకం. జెకర్యా ఎల్లప్పుడు ప్రార్థిస్తున్నప్పటికీ, అతనికి దృఢమైన, లోతైన నమ్మకం లేదు. కేవలం ఆచారంగా మారిన ఆధ్యాత్మికత జీవితం విశ్వాస ప్రయాణంలో ప్రమాదం.

**తరువాయి భాగం వచ్చే సంచికలో**

# శుభవచనం బైబిల్ క్విజ్

జెకర్యా 1-14 అధ్యాయాలు

పేరు ..........................ఇంటి పేరు......................విచారణ ...........................

## I. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి

ఫోన్ నెంబర్................................

1) నాకు ................................................... చేసిన దీపస్తంభము కన్పించుచున్నది.

2) ఆ దినములలో ప్రభువు ..................................................... వసించు వారిని కాపాడును.

3) దూరమున నున్నవారు తిరిగి వచ్చి ప్రభువు ..................................... నిర్మాణమున తోడ్పడుదురు.

4) వారు నన్ను ................................................... నాకు విధేయులు అగుదురు.

5) మీరు ....................... చేయుచు ........................... జీవితము జీవింపవలదని వారిని హెచ్చరించిరి.

6) ఆ ఉన్నత పర్వతము ..................................................... సమతలమైన ప్రదేశమగును.

7) వారు నా ......................................................... నేను వారికి దేవుడనగుదును.

8) తమ ..................................................... చెకుముకి రాతివలె కఠినము చేసికొనిరి.

9) నాకు ........................................................ పట్ల గాఢమైన ప్రేమాదరములు కలవు.

10) నేను రెండు కఱ్ఱలను తీసికొని ఒక దానికి ......................................... అనియు, మరియొక్క దానికి .................................. అనియు పేర్లు పెట్టితిని.

11) అప్పుడు ............................................................ లోకమంతటికిని రాజగును.

12) అతని ..................................................................... అడుగుకో బోవుచున్నాము.

13) మీరు ............................................ కాలమున వాన కొరకు ప్రభువును వేడుడు.

14) వారిని ................................................ వెండిని వలె శుద్ధి చేయుదును.

15) మహా నగరముల నుండి ప్రజలు ........................................... ఏతెంచు కాలము వచ్చుచున్నది.

16) వారిపై దయజూపి వారిని ఎల్లరిని ............................................. కొనివత్తును.

17) నేను నా ................................................. ఒక కాపరిని నియమించితిని.

18) దేవుడు మీకు .................................................. నున్నాడని వింటిమి.

19)....................................... రథములు రెండు కంచు కొండల నుండి వెలుపలికి వచ్చుచుండెను.

20) నేను మరల .......................................చుడగా ఆకసము నెగురుచున్న గ్రంథపు చుట్టు కన్పించెను.

21) నేను యెరూషలేమును కొలిచి దాని ........................, ....................... తెలిసికోగోరుచున్నాననెను.

22) .................................... మీద నేరము మోపుటకై సాతాను అతని కుడిప్రక్కన నిల్చుండి ఉండెను.

23) కావున నేను ...................................... దయచూపుటకు ఈ నగరమునకు తిరిగి వచ్చితిని.

24) ఆ కాలమున పెక్కు జాతులు ..................................... వద్దకు వచ్చి అతని సొంత ప్రజలగుదురు.


25) ఒకరి యెడల నొకరు ..................................., .................................., మెలగవలెను.

**శుభవచనం బైబిల్ క్విజ్ జవాబు పత్రాన్ని విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలో గానీ** ఫిబ్రవరి నెల 25వ **తేదీలోపు మాకు పంపించాలి.**

**వచ్చే నెల పాఠ్యాంశం: హగ్గయి 1-2; మలాకీ 1-4 అధ్యాయాలు**

# ఇంద్రధనుస్సు

గలిలీయసరస్సు తీరమున యేసు నడుచుచు, వలవేసి చేపలనుపట్టు పేతురు అను పేరుగల సీమోనును, అతని సోదరుడగు అంద్రెయను చూచెను. వారు జాలరులు. “మీరు నన్ను అనుసరింపుడు. మిమ్ము మనుష్యులను పట్టువారినిగా చేసెదను” అని యేసు వారితో పలికెను (మత్తయి 4,18-19). యేసుప్రభు పలికే ఈ చిత్రాన్ని రంగులమయం చేద్దాం.



**పేరు:..................................వయస్సు........తరగతి........స్థలం.................**

<u>సూచన :</u>

1. కేవలం 15 సం॥ల లోపు పిల్లలే ఈ పోటీలో పాల్గొనాలి.
2. రంగులు నింపిన చిత్రాన్ని మీ విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలోగానీ ఫిబ్రవరి నెల 25 తేదీలోపు మాకు పంపించాలి.



# "పిల్లలూ! యేసయ్య మిమ్ములను పిలుస్తున్నాడు"

"సంపదలున్న చోటనే నీ హృదయముండును"
(మత్తయి 6,22)

**ప్రియమైన చిన్ని బిడ్డలారా!**

యేసు ప్రభువుతో పాటు ఉంటడం, ఈ లోకములో ఒక వ్యక్తి జీవితంలోనే గొప్ప వరం. అందరు దేవునితో పాటు ఉండటానికి ఇష్టపడుతారు. ఎందుకంటే యేసయ్యతో పాటు ఉంటే, మనం సంతోషంగా జీవించవచ్చు.

చిన్న బిడ్డలారా! మత్తయి 6,22 వాక్యము ద్వారా యేసయ్యతో పాటు ఉండటానికి యేసు ప్రభువు మనకొక్క మంచి సలహానిస్తున్నారు. మన హృదయము, మన సంపదలున్న చోటనే ఉండును. యేసయ్యను మన జీవితములో అతి గొప్ప సంపదగా మనం బావిస్తే, మన హృదయం ఎల్లప్పుడు యేసయ్యతో పాటు ఉండును. యేసయ్య హృదయమునకు దగ్గరగా ఉన్న వారంగా మనం మారుతాము. కాబట్టి చిన్న బిడ్డలారా, ఈ రోజునుండి యేసయ్యను అతిగొప్ప సంపదగా జీవించి యేసయ్యకు ఇష్టమైన బిడ్డలుగా మారే ప్రయత్నం మనం చేస్తాం.

దేవుడు మిమ్ములను దీవించును గాక.



# దేవుని ప్రణాళిక

**"ఓ నా తండ్రి, సాధ్యమైనయెడల ఈ పాత్రము నా నుండి తొలగిపోనిమ్ము అయినను నా ఇష్టము కాదు, నీ చిత్తమే నెరవేరనిమ్ము" (మత్తయి 6,39)**

ప్రియమైన యవ్వనస్తులారా! మన జీవితం అనేది ఒక ప్రయాణం పరలోకం అనే గమ్యములో చేరుటకు మనం చేస్తున్న ప్రయాణమిది. ఈ ప్రయాణంలో యవ్వన కాలం అత్యంత ముఖ్యమైన దశ. మన గమ్యములో గెలుపు తీరములో మనం చేరాలంటే, ఈ అతి ముఖ్యమైన దశను విజయవంతంగా మనం దాటాలి. ప్రతి ఒక్కరి జీవితంలో ఈ దశను దాటడం కష్టంగా ఉంటుంది. మత్తయి 6,39 వాక్యము ద్వారా యేసు ప్రభువు యవ్వనస్తులందరికి ఈ దశను దాటుటకు ఒక మంచి సలహాలిస్తున్నారు.

గెత్సెమను తోటలో మహా ఆవేదన చెందుతూ, రేపు జరుగబోయే సంఘటనలు (సిలువ మరణము) తన కళ్ళ ముందు జరిగినట్లు దృశ్యమానం చేస్తూ, మూడు సంవత్సరాలు తనతో పాటు తిరిగిన శిష్యులు కూడ తనను అర్థం చేసుకోకుండా నిద్రిస్తున్నారని బాధతో, ఒంటరితనాన్ని కూడా అనుభవించి, మహా దు:ఖముతో యేసుప్రభువు ఈ విధంగా ప్రార్థిస్తున్నారు.

**"ఓ నా తండ్రి, సాధ్యమైన యెడల ఈ పాత్రము నా నుండి తొలగిపోనిమ్ము"**

ప్రియమైన యవ్వనస్తులారా! గెత్సెమను తోటలో యేసు ప్రభువు అనుభవించినటువంటి బాధలు మన జీవితములో కూడా వస్తూనే ఉంటాయి. జీవితాంతం ప్రభావం చూపే కొన్ని నిర్ణయాలు ఈ దశలో మనం తీసుకోవాలి. యేసుప్రభువు తన సిలువ మరణాన్ని దృశ్యమానం చేసినట్లు, కొన్ని సంఘటనలు దృశ్యమాన రూపంలో మన మనస్సులోకి, మన కళ్ళ ముందుకు వస్తూనే ఉంటాయి. కొన్నిసార్లు మనం ఎంతగానో నమ్మి మన దగ్గర మన బాధలో నిల్చుండారని నిమ్మినవారు, మన బాధలలో మనల్ని ఒంటరిగా విడిచిపెట్టి మనం ఒంటరితనానికి గురియైన సందర్భాలు ఎన్నెన్నో ఉన్నాయి. యేసు ప్రభువా, సాధ్యమైన యెడల ఈ పాత్రము నా నుండి తొలగిపోనిమ్ము అని మనం కూడా ప్రార్థన చేసి ఉండవచ్చు. ప్రియులారా! యేసుప్రభువు ఈ దశను దాటిన విధానం మనకు ఆశ్చర్యం కలుగజేస్తుంది. అలా బాధలో కృంగిపోయి ప్రార్థించిన మరో క్షణంలోనే యేసు ప్రభువు ఈ విధంగా తండ్రిని వేడుకొని తన ప్రార్థనను పూర్తి చేసుకుంటున్నారు.

**"అయినను నా ఇష్టము కాదు, నీ చిత్తమే నెరవేరనిమ్ము"**

ప్రియమైన యవ్వనస్తులారా, మనుపగా కృంగిపోయి, ఆవేదన పడిన మరో క్షణంలోనే తన తండ్రి దేవుని వైపు ఆయన తన మనసును మరల్చారు. ఒంటరితనంలో తన తండ్రి తనకు చేదోడు వాదోడుగా నిల్చున్నారని ఆయన మరచిపోలేదు. దేవుని వైపు ఆయన తన మనసును మలచి, దేవుని చిత్తానికి తలలు వంచి

మనం తన జీవితములో గెలుపుతీరాన్ని చేరి మనకందరికి మాదిరిగా నిలుస్తున్నారు. మనం మన జీవితంలో ఓడిపోవడానికున్న ముఖ్యకారణం, యేసుప్రభువులాగా మనం కష్టదు:ఖ సమయాలలో దేవుని వైపు మన తండ్రి వైపు మన హృదయాలను మలచడం లేదు. కష్టములో కృంగిపోయి జీవించేవారు మనం కష్టసమయములో ప్రేమగల తండ్రి మనతోపాటు ఉన్నారని మనం మరచి పోతున్నాము. ఒంటరితనంలో కూడ మనకు తోడై వస్తున్న యేసయ్య వైపు మనం చూస్తే విజయతీరం చేరడంలో ఆయన మనకు తోడ్పడుతారు. అదే విధంగా తన జీవితంలో ఎదురయ్యే అత్యంత బాధమయ సమయములో కూడ యేసు ప్రభువు తన తండ్రి దగ్గరకే వెళ్ళారు. ఇంక దేని మీద కూడ ఆయన ఆశ్రయించలేరు. ప్రియులారా! కష్టదు:ఖ సమయాలలో కూడ, దేవుడు దగ్గర ఉన్నారని మనం గుర్తించుకుందాం, దేవుని వైపు మనం మరల మన మనస్సును మలచుదాం, విజయతీరాని చేరుదాం.

---

# సాక్ష్యం

## యేసయ్య కృప


నా పేరు డి. రోస్‌మేరి. నేను భట్వాన్‌పల్లి పరిధిలోని గుండ్లసోమారం గ్రామానికి చెందినప్పటికి వివాహం తరువాత జెండావెంకటపురంలో ఉంటున్నాను. గత నెలలో నా తమ్ముడు జాన్‌సన్ వ్యవసాయంలో వాడే రసాయనాల వాసనలు పీల్చడం వల్ల తీవ్రమైన అస్వస్థతకు లోనయ్యాడు. వెంటనే ఆసుపత్రిలో చేర్పించాము. ఊపిరితిత్తులు దెబ్బతినడం వల్ల పదిరోజులపాటు ఆసుపత్రిలో ఉండవలసి వచ్చింది. నేను తదేక దీక్షతో యేసుప్రభు పాదాల వద్ద అనుదినం ప్రార్థించడం మొదలుపెట్టాను. అలాగే త్వరగా నా తమ్ముడు స్వస్థత పొందితే బహిరంగంగా “జీవస్వరం” ఆధ్యాత్మిక మాసపత్రికలో “నువ్వు చేసిన మేలును అందరికి ప్రకటిస్తాను ప్రభువా!” అని పదే పదే వేడుకున్నాను. “నా పేరిట తండ్రిని ఏమి అడిగినా మీకు అనుగ్రహించబడును”. అన్న యేసయ్య వాగ్దానం మా కుటుంబంలో, నా తమ్ముడి విషయంలో మరోసారి నిరూపితమైంది. సమస్త ఘనత, మహిమ ప్రభావములు ఆ దేవాది దేవునికే చెందును గాక!

**నీ కృప చాలు ప్రభువా!**


**ప్రభువైన యేసు క్రీస్తుకు కృతజ్ఞత వందనాలు**



**(గమనిక–దేవుడు మీ పట్ల చేసిన అద్భుతములను, అసాధ్యకార్యాలను గూర్చి సాక్షమిచ్చి, దేవుని నామాన్ని ఘనపర్చాలనుకునే వారు ఈ నంబరులో సంప్రదించండి– 9440617357)**




## 12 నెలలు క్రమం తప్పకుండా శుభవచనం బైబిల్ క్విజ్‌లో పాల్గొన్నవారు



1. ఇ. అనిల్ కుమార్, రాంపూర్
2. డి. నేహ, రాంపూర్
3. ఇ. జయ, రాంపూర్
4. డి. లావణ్య, బెల్లంపల్లి
5. పి. పుష్ప, బెల్లంపల్లి
6. పి. మరియ, బెల్లంపల్లి
7. డి. స్వామి, బెల్లంపల్లి
8. డి. స్వరూప, బెల్లంపల్లి
9. మార్టిన్ రెజీనామేరి, బెల్లంపల్లి
10. ఎల్. నీలూ, బెల్లంపల్లి
11. ఎల్. ప్రవళిక, బెల్లంపల్లి
12. ఎమ్. తెరెస్సా, బెల్లంపల్లి
13. పి. సూలోచన, బెల్లంపల్లి
14. పి. మనీషామేరి, బెల్లంపల్లి
15. పి. తోమస్, బెల్లంపల్లి
16. డి. విశ్వనాధ్, బెల్లంపల్లి
17. బి. చంద్రం, ఊట్నూర్
18. ఆర్. స్వర్ణ ఇంద్రవెల్లి
19. కె. కళ్యాణ్, ఇంద్రవెల్లి
20. కె. తార, ఇంద్రవెల్లి
21. కె. నయన్, ఇంద్రవెల్లి
22. కె. సురేష్, ఇంద్రవెల్లి
23. కె. మేఘన, ఇంద్రవెల్లి
24. జి. సుగుణ, మందమర్రి
25. టి. ఫాతిమా, మందమర్రి
26. జి. జోస్మి, మంచిర్యాల
27. Sr. క్లారా CMC, మంచిర్యాల
28. ఇ. మేరి, మంచిర్యాల
29. ఎమ్. జోషువా జాన్‌సన్, మంచిర్యాల
30. జి. సంతోషా మంచిర్యాల
31. డి. రూతు, మంచిర్యాల
32. బి. రక్షిత, మంచిర్యాల
33. జె. కీర్తన, మంచిర్యాల
34. డి. మదురిమ, మంచిర్యాల
35. డి. దీపరాణి, మంచిర్యాల
36. ఎమ్. శాంతకుమారి, మంచిర్యాల
37. డి. అనుస్వేత, మంచిర్యాల
38. ఎ. రజిత, భీమారం
39. Sr. లీమా, CMC, భీమారం
40. సిహెచ్. మీనాక్షి, భీమారం
41. Sr. రోస్‌లిట్, CMC, చెన్నూర్
42. Sr. అంజనా CMC, చెన్నూర్

# బైబిల్ దృశ్యమాలిక


మరునాటి ఉదయం
ఏంటీ ఇది?
!!
రుచిగా!
ఇది మన్నా!
పరలోకపు
ఆహారము
కొన్ని రోజులకు
ఇక ఈ మన్నా
మేము తినలేము ...
ఆ ఈజిప్టు రుచులేరుచులు
ఆ మాంసం తిని ఎన్ని
రోజులయిందో?
మాకు
“మాంసం”
కావాలి
“యెహోవా” మనకు
మాంసం ఇస్తాడు,
మీరు
పొట్టలు పగిలినంతగా
తినవచ్చు.

# శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు

**నహూము 1-3, హబక్కూకు 1-3, జెఫన్యా 1-3**

1). అపకీర్తి (హబ 2,16)

2). యిస్రాయేలు (జెఫ 2,9)

3). పవిత్రమైన (హబ 1,13)

4). ద్రాక్షామద్యము (హబ 2,5)

5). బలము (జెఫ 3,17)

6). మంచివాడు, ప్రజలను (న 1,7)

7). ప్రభువు (హబ 2,20)

8). శుభవర్తమానము (నహు 1,15)

9). సజ్జనులను (హబ 1,4)

10). కొల్చువారిని (జెఫ 1,9)

11). హృదయములను (జెఫ 3,9)

12). భయముతో (నహ 2,6)

13). నీతిమంతులు (హబ 2,4)

14). తీర్పు (జెఫ 1,7)

15). వర్తకులు (నహ 3,16)

16). పన్నాగములు (హబ 2,10)

17). ప్రవక్తలు బాధ్యత (జెఫ 3,4)

18). కోపింపడు, కానిమహాశక్తి (నహ 1,3)

19). బాకీదారులు (హబ 2,7)

20). ప్రభువు (జెఫ 1,14)

21). బలము (హబు 3,19)

22). ప్రభువు (జెఫ 3,15)


23). ఇస్రాయేలీయులలో (జెఫ 3,13)

24). కీర్తిగా (జెఫ 3,19)

25). మీ ప్రజలను (జెఫ 3,20)

**వచ్చే నెల పాఠ్యాంశం: హగ్గయి 1-2; మలాకీ 1-4 అధ్యాయాలు**

# శుభాకాంక్షలు అందించండి



**జన్మదినం, వివాహము, వివాహ వార్షికోత్సవ, విచారణ పండుగలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేయాలనుకునేవారికి ఇదొక సదావకాశం. మీరు మీ ఫోటోను, ప్రచురించవలసిన వార్తను పంపించినట్లయితే మేము మీ తరుపున ఈ మాసపత్రికలో శుభాకాంక్షలు ప్రచురిస్తాము.**

బ్లాక్ & వైట్ ఫుల్ పేజీ రూ. 1000/-

బ్లాక్ & వైట్ ఆఫ్ పేజీ రూ. 500/-

బ్లాక్ & వైట్ క్వాటర్ పేజీ రూ. 250/-

ఈ సదావకాశమును వినియోగించుకొని మీ కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియజేయండి.

**వివరాలకు సంప్రదించండి**

9440874028

**రచయితలారా, గమనించండి! వెంటనే రచనలు పంపండి!**

ఆధ్యాత్మిక స్ఫూర్తినిచ్చే రచనలు, కథానికలు, కవితలు, పిల్లల కథలు, మన విశ్వాసం గురించిన వివిధ అంశాలపై సామాజిక స్ఫూర్తినిచ్చే రచనలు వెంటనే పంపండి. **మీ రచనలు ప్రతినెల 12వ తేదిలోగా చేరాలి.**

అలస్యంగా వచ్చే రచనలు పరిశీలింపబడవు.

**వివరాలకు సంప్రదించండి**

9398764408

**ఈ పత్రికను పొందాలనుకునే వారు మీ వివరాలు, అడ్రస్ మాకు పంపించండి**

**వార్షిక చందా 120 రూ॥లు**

**మా అడ్రస్**

**జీవస్వరం**

బిషప్స్ హౌస్, మంచిర్యాల - 504 208

మంచిర్యాల జిల్లా, తెలంగాణ

Cell : 9398764408, e-mail : jeevaswarammagazineadb@gmail.com